# లోయలూ. శిఖరాలూ



"మనిషి చాలా వికృత జీవి. ప్రకృతిలోని సౌందర్యం మనిషి జీవితంలో లేదు" అన్నాడు కళాధర్.

కళాధర్ అరకులోయలో నిలబడి వున్నాడు. పక్కనే ఉన్నది అతని స్నేహితుడు శ్రీరాం. కళాధర్ చూపులు ఎత్తుగా వ్యాపించిన శిఖరాల మీదా, పచ్చని చెట్ల మీదా వున్నాయి. అతని చూపుల్లో రసదృష్టి మెరుస్తోంది. ఆ రసదృష్టే అతణ్ణి హైదరాబాదు నుంచి అరకులోయ రప్పించింది.

"నిజానికి సౌందర్యం కృత్రిమం. నీలాంటి వాళ్ళు సృష్టించే సాహిత్యమూ కృత్రిమమైందే. జీవితమే సహజమైంది" అన్నాడు శ్రీరాం నిదానంగా. ఎదురుగ్గా నిటవాలుగా సాగిన లోయల్నీ, లోయల్లోకి వంపులు తిరుగుతూ పోయే దారుల్నీ, అక్కడక్కడా దిగువున కన్పించే గుడిసెల్నీ చూస్తున్నాడతను. శ్రీరాం మాటలు కళాధర్‌కి మింగుడు పడలేదు.

"అంటే నీ వుద్దేశం కళా విలువలన్నీ అబద్ధమా?" అడిగాడు వాదానికి దిగుతూ.

శ్రీరాంతో వాదానికి దిగటమంటే ఎంతో యిష్టం కళాధర్‌కి. ఒక్కోసారి వాదనలో అహాన్ని తృప్తి పరచుకోవటం, ఒక్కోసారి వాదనల్లోంచి ఏదైనా విషయం నేర్చుకోవటం కళాధర్‌కి అలవాటు. అందుకు శ్రీరాం కన్నా మించిన స్నేహితుడు లేడతనికి. కనకనే పనిమీద విశాఖ వైపు వచ్చినప్పుడల్లా శ్రీరాంని కలవకుండా ఉండలేడు. ఈసారి అతణ్ణి బలవంతంగా సెలవు పెట్టించి మరీ అరకువేలీ లాక్కొచ్చాడు.

శ్రీరాంకి వాదాలంటే సరిపడవు. ఏ వివాదాల్లోనైనా తన భావాల్ని ప్రతిపాదిస్తాడే గాని ఆ భావాలు గెలవాలని పట్టుబట్టడు. ఆ పట్టుదల కళాధర్‌లో వుంది.

"కళా విలువలన్నీ అబద్ధమని నేననను గానీ కళ కంటే జీవితమే విశాలమంటాను. జీవితంలోని చీకటి వెలుగుల్ని స్పష్టంగా పసికట్టడంలో కళాకారులు ఎప్పటికప్పుడు విఫలమవుతూనే ఉన్నారు. కాకుంటే తక్కువ విఫలమైనవాడు గొప్ప కళాకారుడు" శ్రీరాం అన్నాడు. నవ్వుతూ కళాధర్ వంక చూస్తూ.

"వ్యాపారంలో పడి నీలో సౌందర్య దృష్టి లోపించింది. అటు చూడు, ఆ నిశ్శబ్ద శిఖరాల మీద ఆకాశ దేవతలు స్వప్నాలు కురిపిస్తున్నట్టుంది."

"నాకు మాత్రం పొట్టలో ఎలుకలు పరిగెత్తుతున్నట్టుంది."

కళాధర్‌కి కోపమొచ్చింది శ్రీరాం మాటలకి. అతని మొహం చూసి శ్రీరాం గలగలా నవ్వేశాడు. ఇద్దరూ భోజనానికి బయల్దేరారు.

హోటల్లో భోంచేయగానే అరకువేలీ ఆనందమంతా హరించుకుపోయింది కళాధర్‌లో.

"ఈ హోటల్లో భోంచేసినవాడు మళ్ళీ తొందరపడి ఈ లోయలోకి వస్తాడనుకోను" అన్నాడు శ్రీరాంతో. ఇంత అందమైన ప్రదేశాన్ని మంచి యాత్రాస్థలంగా ప్రభుత్వం ఎందుకని వృద్ధి చేయటం లేదో అతనికర్థం కాలేదు.

ఒక రోజల్లా లోయలో గడిపారు శ్రీరాం కళాధర్‌లు. అక్కడి జలపాతాలు, శిఖరాలూ కళాధర్‌నెక్కువగా ఆకర్షిస్తే అక్కడి ప్రశాంతత శ్రీరాం నెక్కువగా ఆకర్షించింది. వ్యాపార వ్యవహారాల్లో నలిగిన మనస్సుకి విశ్రాంతి లభించినట్టయ్యింది. కాశ్మీరు లోయల్తో పోల్చితే అరకు లోయలంత అందమైనవి కావని అతనికి తెలుసు. అయినా కళాధర్‌తో కలిసి తిరిగి చాలా కాలమైంది.

"ఇంకో రోజు ఇక్కడే ఉందామా ఏమిటి?" అడిగాడు కళాధర్‌ని.


"హోటల్ తిండి నీ వంటికి సరిపడితే అలాగే కానీ" అన్నాడు కళాధర్.

అన్నాడే కానీ తెల్లారి నిద్రలేవగానే ఇంటికి బయల్దేరదామనుకున్నాడు. ఇల్లు వదిలి చాలా రోజులైంది. సెలవు లెక్కువైతే ఆఫీసులో బాసు చిటపటలాడతారు.

ఉదయమంతా పాడేరు రోడ్డు వెంబడి ఎత్తుపల్లాలెక్కుతూ తిరిగారు. ఇంత దూరం వచ్చినందుకు ఏ వస్తువు కొనుక్కుందామన్నా ఎక్కడా ఏం మంచి షాపూ కన్పించలేదు. మధ్యాహ్నానికి తయారై తిరుగు ప్రయాణానికి రైల్వేస్టేషన్ చేరుకున్నారు.

స్టేషనంతా నిశ్శబ్దంగా వుంది. ఎక్కడా హడావుడి లేదు. పది మంది ప్రయాణీకులు తప్పలేదు. రైలు సరైన టైముకి రావటం లేదనీ, అలవాటు ప్రకారం ఆలస్యంగా వస్తుందనీ తెలిసింది. శ్రీరాం వెయిటింగ్ రూమ్‌లో కూర్చున్నాడు. కళాధర్ ప్లాట్ ఫారం మీద కొచ్చి నిలబడ్డాడు. కొండల్లోంచి మెలికలు తిరుగుతూ వస్తున్న పట్టాలు. ఎలక్ట్రిక్ ట్రాక్. ఎదురుగా దూరంగా పడి ఎడమలో వ్యాపించిన శిఖరాలు. శిఖరాం మీద దేవదారు చెట్లు. ఎటు చూసినా నిశ్శబ్ద సంగీతం. అగాధలోయల్లో ఏదో మహా ప్రాచీన పవిత్ర మౌనగీతం సుడితిరుగుతున్న సవ్వడి. హఠాత్తుగా తనేదో నూతన పవిత్ర లోకంలోకి వచ్చిపడ్డట్టుగా అనుభూతి చెందాడు

## —పాపినేని శివశంకర్



కళాధర్. ఆఫీసూ, యిల్లూ, సంసారం. బ్యాంక్ బ్యాలన్సు, ప్రమోషన్ కోసం పడిగాపులు. అంతా అబద్ధం. నీరెండలో ఈ అరకులోయ సౌందర్యం సౌందర్యమే శాశ్వతం. ఎప్పటికీ యిక్కడే యిలాగే వుండిపోతే ఎంత బావుంటుంది? కళాధర్ మనస్సులో ఏదో కవిత మెల్లగా మొలకెత్తుతోంది.


ట్రెయిన్ వస్తున్నట్టు గంట మోగింది. మెల్లమెల్లగా జనం వస్తున్నారు. శ్రీరాం వచ్చి కళాధర్ పక్కనే నిల్చున్నాడు. ట్రెయిన్ రాగానే గబగబా లోపలికెక్కి ఎక్కిన పక్కనే కిటికీ దగ్గర కూర్చున్నారిద్దరూ. అటు వైపు నుంచే ప్రకృతి బాగా కన్పిస్తుందని.

...కళాధర్‌కీ శ్రీరాంకీ ఒకానొక విచిత్ర పరిస్థితుల్లో స్నేహం ఏర్పడింది. కొన్నేళ్ల కిందట కళాధర్ ఆఫీసు తరఫున ఏదో కాన్ఫరెన్స్‌లో పాల్గొనటానికి విశాఖపట్నం వచ్చాడు. ఆఫీసు పని ముగిసిన తర్వాత బీచ్ చూడ్డానికి వెళ్ళాడు. సముద్రపు ఒడ్డున కూర్చున్నప్పుడు పక్కన మరో చోట ఇద్దరు ముగ్గురు వ్యక్తులు కూడా మాట్లాడుకుంటూ వున్నారు. పిక్నిక్ కోసం వచ్చిన స్కూల్ పిల్లల్తో అంతా కోలాహలంగా వుంది. ఇంతలో ఎవరో పిల్లాడు సముద్రంలో లోతుకు వెళ్లి మునిగిపోతుండగా పిల్లలంతా గోల పెట్టారు. కళాధర్ ఆ దృశ్యం చూసి కొయ్యబారి పోయాడు. జరుగుతుందేమిటో గమనించేలోగా పక్కనున్న వాళ్లలో ఒకతను మహా వేగంగా సముద్రంలోకి దూసుకెళ్ళాడు. రెండు మూడు నిమిషాల్లో ఆ పిల్లాణ్ణి ఒడ్డుకు చేర్చటం, సపర్యలు చెయ్యటం చూశాడు కళాధర్. అంతా మెచ్చా వేం అతని ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు. అతని స్నేహితుల మాటలవల్ల కళాధర్‌కి తెలిసింది అతనికి సరిగ్గా ఈత రాదని. ఆ సాహసం చెయ్యటం ఆశ్చర్యం వేస్తున్నాడు. దగ్గరికి వెళ్ళి ప్రశంసించాడు. ఆ వ్యక్తి ముఖంలో ఏ ఉద్రేకం లేదు. మామూలుగా నవ్వు ముఖంతో మాట్లాడుతున్నాడు.

"మీకు సరిగ్గా ఈత రానప్పుడు ఇంత ధైర్యం ఎలా చేసారు?" అడిగాడు కళాధర్.

"ఇది ధైర్యం కాదు" అన్నాడు శ్రీరాం మామూలుగా.

మరేమిటని కళాధర్ తర్కించలేదు. అర్థం చేసుకున్నాడు. ఈత వచ్చిన తను తటపటాయిస్తుండగా సరిగ్గా ఈత రాని ఆ వ్యక్తి నిర్భయంగా సముద్రంలోకి వెళ్ళాడంటే అది కేవలం ధైర్యం కాదు. దాని వెనుక




మరేదో ఉంది. వాళ్ల స్నేహానికదే నాంది. అప్పటినుంచి కళాధర్ ఎప్పుడు విశాఖ వచ్చినా శ్రీరాంని కలిసే వాడు. ఒకళ్లనుంచి మరొకళ్లు ఎన్నో విషయాలు నేర్చుకున్నారు. సాహిత్యం లోతులు శ్రీరాం కంతగా తెలీవు. వ్యాపార లావాదేవీలు కళాధర్‌కీ తెలియవు. కొద్ది పరిచయంలోనే వ్యాపారం శ్రీరాం ప్రవృత్తి కాదని కళాధర్ గ్రహించాడు. వ్యాపారంలోనూ అతనిదొక పద్ధతి.

"వ్యాపారానికీ నీతికీ ఎలాంటి సంబంధమో నాకర్థం గావటం లేదు" అన్నాడొకసారి కళాధర్.

"వేశ్యలకి మాత్రం నీతి వుండొద్దా అని మధుర వాణి అన్నమాట గుర్తులేదోయ్ మిత్రమా? దేని నీతి దానికుంటుంది" అన్నాడు శ్రీరాం...

ట్రయిన్ కదిలింది. పెట్టె అంతా నిండిపోయింది. నీరెండలో మెరుస్తున్న పట్టాలు మీదుగా లోయల మధ్యగా రైలు బయల్దేరింది.

"ఈ ప్రకృతిలో ట్రయిన్ ఏ మాత్రం శబ్దం వెయ్యకుండా ప్రయాణిస్తే ఎంత బావుంటుందో" అన్నాడు కళాధర్.

"కానీ ఏం చేద్దాం? పట్టాలు లేకుండా బండి నడవదాయే" అన్నాడు శ్రీరాం హాస్యంగా.

దూరంగా, దగ్గరగా లోయల లోతులు, వదును ప్రదేశాల్లో పచ్చటి ఆవ చేలు. ఎటుచూసినా ఆకుపచ్చని ప్రకృతి. అక్కడక్కడా కొండ జాతి వాళ్ల గుడిసెలు. గుడిసెల్లోంచి పొగలు వలయాలు వలయాలుగా లేస్తున్నాయి. అక్కడక్కడా రాళ్లమీద కాయలు కొరుక్కునే. కోతులూ, రవికల్లేని కొండజాతి స్త్రీలూ కనిపిస్తున్నారు. కళాధర్ మనస్సులో ఏవో భావాలు సుడి దిరుగుతున్నాయి.

పెట్టెలో ఒక పక్కంతా ఎవరో కాలేజీ విద్యార్థులు కూర్చున్నారు. ట్రయిన్ ఎక్కినప్పటినుంచీ ఒకటే కబుర్లూ, సరదాలుగా వుంది వాళ్ల వ్యవహారం. ఉండి ఉండీ అందులో ఒకతను పాటందుకున్నాడు.

పన్నెండు డబ్బాలా పాసెంజరెల్తాందీ
ఏ డబ్బాలో వున్నాయే — ధర్మపూరి దానమ్మా!!
నువ్వాడే సింతల్లూ నేనాడే మావిళ్లా
ఎంతెల్లం మరిసితివే — ధర్మపూరి దానమ్మా!!

తక్కిన కుర్రాళ్లు వంత అందుకున్నారు. చప్పట్లు కొడుతున్నారు. పెట్టె అంతా హోరెత్తి పోయింది. శ్రీరాం ఆసక్తిగా వాళ్లనీ వాళ్ల పాటనీ గమనిస్తున్నాడు. పాట పూర్తయి కాలేజీ కుర్రాళ్లు కబుర్లలో పడుతుండగా కళాధర్‌తో అన్నాడు:

"ఈ వాతావరణంలో ఎలాంటి వాళ్ళకీ కవితావేశం వస్తుందోయ్!! మరి నువ్వేమో వూరికే వుండిపోయావు. ఏదైనా వినిపిద్దూ?"

కళాధర్ మెల్లగా గొంతు విప్పాడు.

అవనికీ ఆకాశానికీ మధ్య అనంత సౌందర్యం నువ్వే
అజ్ఞాత కాలం నుంచీ వాడని స్వప్నంతో
శిఖరమై లోయలై
నా కోసం ఎదురు చూస్తున్నది నువ్వే
నురి వెచ్చని చలిలో
సజీవ నిశ్శబ్ద సరస్సువు నువ్వే...

"బావుంది. ఇంకొంచెం ఆ స్టాంజేదైనా పాడుండా జతచేర్చు" అన్నాడు శ్రీరాం.

చీకటి పడుతోంది. లోయలంతటా చీకటితోపాటు పొగమంచు ఆవరిస్తోంది. శిఖరాలు మసగ్గా కనిపిస్తున్నాయి. సన్నటి చలి. కళాధర్ చేతులు కట్టుకుని బయటకు చూడసాగాడు. రైలు బొర్రా గుహల వద్ద ఆగింది.

పెట్టె అంతా జనం నిండి వున్నారు. కొత్తగా ఎవ్వరూ లోనికి రాకుండా తలుపులు బిడాయించారు. బయటనుంచి ఎవరో తలుపులు బాదుతున్నారు అరుస్తూ. కానీ తలుపులు తియ్యటం లేదు. చూస్తున్న శ్రీరాంకి ఈ పద్ధతి రుచించలేదు. గబుక్కుని తలుపు దగ్గరకెళ్లి అక్కడి వాళ్లు వారిస్తున్నా వినకుండా తలుపు తీశాడు.


## 2

అలా తలుపు తీశాడో లేదో ఒక బొగ్గుల బస్తా దభీమని లోపల పడింది. జనం ఉలిక్కి పడి పక్కకు తప్పుకున్నారు. ఆ బస్తాను లోనికి నెట్టుకుంటూ పాతికేళ్ల యువతి లోపలికొచ్చింది. ఎర్రగా అందంగా వుంది. చెవులకి లోలాకులు తళతళ మెరుస్తున్నాయి.

"అంత సేపట్నుంచీ తలుపులు బాత్తుంటే తియ్యరేటి బావూ? ఈ బండి పోతే మళ్లీ బండి లేదు. మావేం గావాల?" అడిగింది అందర్నీ ఉద్దేశిస్తూనూ, ఎవర్నీ ఉద్దేశించకుండానూ. ఆమె ఆకారానికీ, భాషకీ ఎక్కడా పోలిక లేదు.

ఎవరూ మాట్లాడలేదు. కింద ఇంకెవరో ఉన్నారు. చూస్తుండగానే అలా బస్తామీద బస్తా పదిహేను బొగ్గుల బస్తాలు లోపలికొచ్చి పడ్డాయి. ఆ తర్వాత సుమారు ముప్పయ్యేళ్ల లోపు మరో స్త్రీ లోపలికొచ్చింది. ఇద్దరికీ పోలికలున్నాయి. అక్కా చెల్లెళ్ళు కాబోలనుకున్నాడు కళాధర్.

అక్కా చెల్లెళ్లిద్దరూ చేతులు దులుపుకుని మట్టి గోచీలు పెట్టారు. దారికడ్డంగా ఉన్న బొగ్గుల బస్తాల్ని రెండు కంపార్టుమెంటుల మధ్య సందులోకి లాగడం ప్రారంభించారు. వాళ్లిద్దర్లో పెద్దామె చాలా బలంగా



వుంది. చిగింపు గింపోళ్లు. అక్కా చెల్లెళ్లు పాటుగా ఉన్నా బలంగా లేదు. అంతలేసి బరువున్న బస్తాల్ని వాళ్ళు అవలీలగా లాక్కెళుతుంటే కళాధర్‌కి ఆశ్చర్యం వేసింది. కంపార్ట్‌మెంటంతా కిటకిటలాడి పోతోంది. కంపార్ట్‌మెంట్ నడవాలో అయా ఇయా ఇద్దరూ స్టూడెంట్ కుర్రాళ్లు నించుని వున్నారు. పదును వొడ్చాలు. జీన్ పాంట్లు, మెళ్లో గొలుసులు. ఒకరికి నెత్తిమీద టోపీ వుంది. ఆ ఆడవాళ్లు బస్తాలు లాక్కెళుతుంటే కావాలనే వెనక్కి తప్పుకోకుండా వాళ్లని తాకుతుంటూ సుఖ్యానందం పొందుతున్నారు. వాళ్లదేమీ పట్టించుకోలేదు. నడవా పొడుగునా బొగ్గునుసి రాలుతోంది. చూస్తున్నవాళ్లు చిరున్వ్వులు యున్నారు. కళాధర్‌కి, శ్రీరాంకి బొగ్గు నుసి అంటుకుండా పోలేదు. వాళ్లు అయా ఇయా నడుస్తున్నప్పుడల్లా కళాధర్ ఇబ్బంది పడుతూనే వున్నాడు. రైలు ఊరు దాటి ఊరు పోతోంది నెమ్మదిగా మెలికలు తిరుగుతూ.

ఇంకా రెండు బస్తాలు మిగిలిపోయాయి. సర్దటానికి చోటు మిగల్లేదు. పెద్దామె స్టూడెంట్స్ చూస్తున్న దగ్గరికి వచ్చింది. "ఒరే, ధర్మాత్మురాలి దానమ్మ మన దగ్గరకే వచ్చింది రోయ్!" అన్నాడో స్టూడెంట్. తక్కిన వాళ్లంతా గొల్లున నవ్వారు.


చిత్రం P.V. సాయిరాం, కొవ్వూరు

"బాబూ! కాస్త తప్పుకుంటారా? ఈ రెండూ అక్కడెట్టేస్తాను" అని ప్రాధేయపడింది ఆమె.

"ఏ రెండూ?" కొంటెగా అడిగాడో కుర్రాడు.

ఆమె ఏ మాత్రం సిగ్గుపడలేదు. కించపడనూ లేదు.

"బాబ్బాబు. మీకు పుణ్యముంటాది" అని ఒకతన్ని నవ్వుతూ బతిమాలింది. అతను చాలా ఇబ్బంది పడ్డాడు.

"పోనీరా. అంతగా అడుగుతుంటే" సమర్థించాడు పక్కనే మరో కుర్రాడు.

ఎలాగైతేనేం చివరి రెండు బస్తాలూ సీట్ల కిందికి జారాయి ఎవరికీ కనబడకుండా. అక్కా చెల్లెళ్లిద్దరూ చేతులు దులుపుకున్నారు. గోచీలు విప్పి చీరలు సవరించుకున్నారు. పైటల్తో మొహాలు తుడుచుకున్నారు. చలిలోనూ వారి వొంటి నిండా చెమట పట్టింది. శ్రీరాం ఆసక్తిగా వాళ్ళని గమనిస్తున్నాడు. ఇద్దరాడవాళ్లు అన్ని బొగ్గుల బస్తాల్ని రైల్లో వేసుకు వెళ్లటం అతని కాశ్చర్యంగా వుంది. బయట చీకటి పడింది. ఏ దృశ్యాలూ కన్పించడం లేదు కళాధర్‌కి. చలి ఎక్కువైంది. షట్టర్లు వేసేశాడు. తమ వరసలో లైట్లు వెలగడం లేదు. పక్కవరసల్లో మసగ్గా వెలుగుతున్నాయి.

రైలు ఏదో స్టేషన్లో ఆగింది. కుర్రాళ్ల సీట్లో ఎవరో దిగిపోయారు. పక్కనున్న ఒక కుర్రాడు ఆ ఆడవాళ్లకి సీటు చూపించాడు. పెద్దామె ఏ మాత్రం సంకోచించకుండా కూర్చుంది. రెండో ఆమె నిలబడే ఉంది, స్టూడెంట్ల చూపుల్నించి చూపులు తప్పించుకుంటూ. కళాధర్‌కి ఏ మూలనో — ఒక్క క్షణం ఆ రెండో ఆమె తనని సీటడగరాదా అన్పించింది. మళ్లీ తన ఆలోచనకి తనే సిగ్గుపడ్డాడు.

"ఎందాక?" అడిగాడో కుర్రాడు.

"వాల్తేరు దాకా బాబూ"

"ఎందుకూ?"

"ఇయ్యమ్మకు రావాం"




స్టూడెంట్స్‌కీ ఆమెకీ మధ్య మాటలు పెరిగాయి. శ్రీరాం కూడా వాళ్లతో మాటలు కలిపాడు.

"ఇంత కష్టమైన పనులు మీరు చెయ్యటానికి, మీ మగాళ్లేం చేస్తున్నారు?" అని అడిగాడు.

"ఏటిసేత్తారు బావూ? దొరికితే ఏదో పని. పొద్దు గూకేయేలకి తాగి తొంగోటం. రోజుకోపాలి తన్నటం. నా బతుకేవాడో తెల్లారిపోతాంది. ఇదుగో దీనికి వానప్పని. నాదగ్గరే వుంతాది. దీనికి పెల్లెలాగ సెయ్యా అనేదే నాను పడే బాధ. ఒవుళ్లా పట్టించుకోరు."

ఆమె పేరు పైడమ్మనీ, చెల్లెలి పేరు జగ్గమ్మనీ తెలిసింది శ్రీరాంకి. మాటల మధ్యలో పైడమ్మ పెళ్ళయినప్పటి నుంచీ తను పడుతున్న చెరనీ, భర్త తాగి తందనాలాడి సంసారమంతా ఎలా గుల్ల చేస్తున్నదీ చెప్పింది. కళాధర్ వాళ్ల మాటలు వింటున్నాడు. తను జోక్యం చేసుకోలేదు.

"సంసారమంతా పరిక్కంప మీద పీరవార సయ్యింది. నాగేదె లాగ, నాదిలే దెలాగ? ఏటో అంతా ఆ బగమంతుడే సూడాల" అంది పైడమ్మా. మధ్యలో ఆకలి గుర్తుకొచ్చింది. కాబోలు, సంచిలో అరటి పళ్లు తీసి చెల్లెలికొకటిచ్చి తానొకటి తింది. శ్రీరాం కివ్వబోతే తీసుకోలేదు. పక్కనే స్టూడెంట్ అందుకుని తినేశాడు. అరటి పండే కాదు ఆమె పొంకాన్ని తినేసేట్టు చూస్తున్నాడు.

రైలు సారంగరం లోంచి పోతోంది. ఒకటేహోరు. పక్క కంపార్ట్‌మెంట్‌లో ఎవరో ఆ హోరుతో శృతి కలిపి పెద్దగా కేరింతలు కొడుతున్నారు. ఆ చీకటి హోరులో కళాధర్‌కి ఎవరో "అబ్బ ఏటిది?" అనుకోటం వినిపించింది. ఇంతలో రైలు సారంగం దాటింది. చిరువెలుగుల్లో కళాధర్ పైడమ్మ బుగ్గ తుడుచుకోవటం చూశాడు. పక్కనే స్టూడెంట్ ఏమీ తెలీని వాడిలా విగ్రహంలా కూర్చుని వున్నాడు. పైడమ్మ మొహంలో ఏ భావం కన్పించలేదు.

రైలు వేగం తగ్గింది. ఇంతలో కంపార్ట్‌మెంట్ ఆ చివరిదాకా వెళ్లొచ్చిన జగ్గమ్మ గాభరాపడుతూ "ఓలప్పో! బొడ్డోడొస్తన్నాడే" అని కేక పెట్టింది. టి.టి.ఇ.కి వాళ్లు పెట్టుకున్న ముద్దుపేరది. పైడమ్మ ఉలిక్కిపడి "అయ్యొ బగమంతుడా! ఇప్పుడేటి దారి?" అంటూ పైకి లేచింది.

"టిక్కెట్టు లేదా ఏమిటి?" అడిగాడు పక్కన స్టూడెంట్.

వాళ్లు మాట్లాడలేదు. వాళ్లు ఎందుకు కంగారు పడుతున్నారో శ్రీరాంకీ, కళాధర్‌కీ అర్థంగాలేదు.

"ఇయ్యాలిడు తగలడ్డాడేటి? వుప్పుడేటి సెయ్యటం? కానీలేయే ఇయ్యాల మనకి పాప్తం నేదు." అంది పైడమ్మ ఆదుర్దాను కప్పిపుచ్చుకుంటూ.

ఇంతలో రైలు కొత్తవలసలో ఆగటం, టి.టి.ఇ. "ఎవరివీ బస్తాలు?" అని కేకలెయ్యటం ఒకేసారి జరిగింది.



"మాయే బావూ?" అంటూ పైడమ్మ వెళ్లింది.

టిక్కెట్టు చూపమన్నాడు టి.టి.ఇ. ఐదు బస్తాలకీ లగేజీ టిక్కెట్టుంది గానీ తక్కిన వాటికి లేదు. బస్తాలు కిందికి దింపమన్నాడు.

"బాబ్బాబు పది రూపాయలిచ్చుకుంటా" అంటూ పైడమ్మ ప్రాధేయపడింది. టి.టి.ఇ. అటు ఇటూ చూసి ససేమిరా వీల్లేదన్నాడు. కొన్ని బస్తాలు ప్లాట్‌ఫారం మీదికి దిగాయి. జనం గుమికూడారు. శ్రీరాం, కళాధర్‌లూ దిగారు. టి.టి.ఇ. వోటికొచ్చినట్టు తిడుతున్నాడు.

గుంటల్లారా? రోజా ఇదే పనంటే మీకు ? రైల్వే అనుకున్నారా మా బాబాయి సొమ్మనుకున్నారా? దింపండి? ఇవ్వాళ మీ సంగతి చూడాలి" అంటూ స్టేషన్‌లోకి వెళ్ళాడు.

"ఓలప్పో! ఇదేంటే? నాను సెప్తే యినకపోతవి" అంటూ జగ్గమ్మ మొత్తుకుటోంది. అప్పు తెలివి తక్కువతనాన్ని నలగురికీ వినిపిస్తోంది.

"ఇయ్యాల దూటీకి ఈడొచ్చేత్తాడని నాను మాత్రం కలగన్నానేటి? సూడండి బావూ! పోయిన సారి అడిగినం తియ్యనేదని ఆడి కోపం. ఆడు అడిగినంతిత్తే మాకు మిగినేదేటి?" అంటూ మొత్తుకుంటుంది పైడమ్మ.

లగేజీ లేకుండా దొంగ వ్యాపారాలు మామూలేననీ, టి.టి.ఇ. దగ్గర్నుంచి డ్రైవర్ దాకా అందరికీ ఇందులో మామూళ్లుంటాయనీ, వాల్తేరు స్టేషన్ రాక ముందే లగేజి దింపుకోవడానికి డ్రైవర్ రైలు ఆపుతాడనీ జనం మాట్లాడుకుంటున్నారు. కళాధర్ కెందుకో పైడమ్మంటే సానుభూతి కలిగింది. శ్రీరాం మథనపడుతూ జరిగేది చూస్తున్నాడు. అతనికేం చేయడానికీ పాలు పోలేదు. ఎవరిది ఆవేశమో అర్థం కాలేదు.

ఇంతలో ఒక పోర్టర్ వచ్చి ప్లాట్ ఫారం మీద బస్తాల్ని లెక్కపెట్టి "అయ్యగారు రమ్మంటన్నారు" అని పైడమ్మతో చెప్పాడు. అయ్యగారంటే పోలీసని పైడమ్మకి తెలుసు.

"ఓలప్పో! అంటూ జగ్గమ్మ ఏడుపు లంకించుకుంది.

"ఏం పర్నేదే! ఏడవమాక. నువ్వట్టా సూత్తుంటు. నిమిట్లో వచ్చేత్తా" అంటూ పైడమ్మ వెళ్ళింది. ఏం జరుగుతుందో చూద్దామని కొంతమంది వెళ్ళారు! శ్రీరాం కూడా వాళ్ళ వెంట వెళ్లాడు రైలు కదిలే సూచన లేదు.

కళాధర్ అక్కడే నిలబడి పోయాడు. జగ్గమ్మ మెల్లగా ఏడుస్తోంది మసక వెలుతుర్లో ఆమె చెంపల మీద కన్నీరు మెరుస్తోంది. మాటిమాటికీ ముక్కు చీదుకుంటోంది. కళాధర్‌కి ఆమె నోదార్చుదామనిపించింది గానీ ఏమని ఓదార్చాలో తెలియక అలాగే ఉండి పోయాడు.

కాసేపట్లో శ్రీరాం తిరిగి వచ్చాడు. జనంతోపాటు పైడమ్మ కూడా వచ్చింది. చెల్లెల్ని పక్కకి పిలిచి చెప్పింది.

"మరేం వేదు. నువ్వేం బయపడమాక. అంతా సెటిలైపోయిందిలే. ఈడు ముదనష్టపోడుగా నీ ఆ బాబు మంచోడు. నానీడే వుండిపోతాను. నువ్వు బేగెల్లిరా టేషన్ ముందు బండి ఆగుతాది. అయన్నీ కిందికి నాగెయ్యి. పీటు కిందయి మర్సిపోమాక"

జనం రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. "ఎంత బరితెగించిందో చూడా! ఇప్పటిదాకా నా పక్కన పత్తిత్తులాగా కూర్చుంది" అంటున్నాడు చీకట్లో పైడమ్మని ముద్దు పెట్టుకున్న కుర్రాడు.

"ఏమైంది సంగతి?"

అడిగాడు కళాధర్ శ్రీరాంని.

"ఏముందీ? పోలీసాయన రూంలోకి తీసుకెళ్లి ఆమెని నానా తిట్లు తిట్టాడు. కేసు పెడతానన్నాడు. పైడమ్మ మెల్లగా దగ్గరకు చేరి 'నాతోటి రమ్మంటారా?' అని అడిగింది. మాకూ వినబడిందిలే. అంతే! అంత మనిషీ దంగైపోయాడు. కేసు చెట్టెక్కి పోయింది." అన్నాడు శ్రీరాం. ఎందుకో అతని మొహం జేవురించింది.

కళాధర్ మౌనంగా విన్నాడు. శ్రీరాం మళ్లీ అన్నాడు. "నా కెందుకో ఆమెలో ఇప్పటికీ అసభ్యత కన్పించటం లేదు. ఇలాంటి కేరెక్టర్ని ఏ సాహిత్యంలో నెనెప్పుడు చూళ్లేదు."

రైలు కూతేసింది. పైడమ్మ తప్ప అంతా పెట్టెలో కెక్కారు. రైలు కదుల్తుండగా ప్లాట్ ఫారం మీద పైడమ్మ ఒక్కతే ఒంటరిగా కన్పించింది కళాధర్‌కి. వాల్తేరు చేరిందాకా కళాధర్, శ్రీరాం మాట్లాడుకోలేదు.

స్టేషన్‌లో శ్రీరాం నుంచి విడిపోయేటప్పుడు కళాధర్ అన్నాడు "ఒకరు రోయులో నున్నప్పుడూ నిజం"

ఏ మాట అని శ్రీరాం అడిగేదు. నవ్వాడు వెన్నగా.